రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రాజులకాలం కాదు రాజ్యాంగ వ్యవస్థ ఇంటి పన్ను కట్టకపోతే ఇంటికి తాళమా?

**-ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మహేందర్**

**మొయినాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజామొయినోద్దీన్ ఎన్కేపల్లిలో ఒదళితుడు ఇంటిపన్ను కట్టలేదని ఇంటికి తాళంవేయడం హేయమైన చర్య అని, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కొండిగారి మహేందర్ అన్నారు. 3నెలలక్రితం మొయినాబాద్ మండలంలోని 8గ్రామాలు మున్సిపల్‌లో కలిపారు. ఫైనాన్సియల్ ఇయర్‌కు 3నెలల ముందు ఏర్పడిన మున్సిపాలిటీలో కేవలం 3నెలల్లో 100 శాతం పన్నులు వసూలుచేయడం సాధ్యంకాదని, మున్సిపాలిటీలో లక్షాధికారులు, కోటీశ్వరులకంటే, రెక్కాడితేగాని డొక్కాడనిప్రజలే ఎక్కువగా ఉన్నారని, ఇది రాజులకాలం కాదు, రాజ్యాంగవ్యవస్థ అని మున్సిపల్ కమిషనర్ ఖాజామొయినోద్దీన్ తెలుసుకోవాలని హెచ్చరించారు. గ్రామప్రజలు చూస్తుండగా తాళంవేయడాన్ని మొయినాబాద్ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కొండిగారి మహేందర్ తీవ్రంగా ఖండించారు.

## డ్రగ్స్‌రహిత సమాజమే లక్ష్యం

**-ఎస్సై యాదగిరి**

**దుద్యాల్, మార్చి 27, ప్రభాతవార్త:** డ్రగ్స్‌రహిత సమాజమే లక్ష్యం అని ఎస్ఐ యాదగిరి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని కుదురుమళ్ళ గ్రామంలో కళాజాతబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్‌నేరాలు, బాల్యవివాహాలు, హెల్మెట్‌ధరించడం, డయల్100, ప్రమాదాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై యాదగిరి మాట్లాడుతూ ప్రజలు సైబర్‌మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత చెడువ్యసనాలకు బానిసలుగామారి ప్రాణాలుకోల్పోయే స్థాయికి చేరుతున్నారని, యువకులు మాదకద్రవ్యాలు తీసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో డ్రగ్స్‌రహిత సమాజమే లక్ష్యంగా డ్రగ్స్ అనేపదం తెలంగాణలో వినబడకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. యువకులు దుర అలవాట్ల బారినపడకుండా ఉండాలని వివరించారు. గ్రామాల్లో డ్రగ్స్,గంజాయి అమ్మకాలు జరుగుతున్నా, ఎవరైనా తీసుకుంటున్నట్లు అన ుమానం వస్తే సమాచారం అందించాలని సూచించారు.

## ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే సహించేదిలేదు

**-ప్రభుత్వ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**



తొండుపల్లిలో పర్యటిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

**శంషాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే ఎంతటివారైనా సహించేదిలేదని, వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లిలోని లేఅవుట్‌లో పార్కు స్థలాన్ని కబ్జాచేశారని వచ్చిన ఆరోపణలపై గురువారం ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. శంషాబాద్ తహసీల్దార్ రవీందర్‌దత్, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడైనాసరే ప్రభుత్వ భూములను కబ్జాచేస్తున్నట్లు తమదృష్టికివస్తే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నీటికుంటను మట్టితో పూడ్చి ప్లాట్‌గా మార్చి విక్రయించినట్లు తమకు దృష్టికి వచ్చిందని దానిని కబ్జాచేసినవారిపై చట్టపరమైన చర్యలుతీసుకుంటామని స్పష్టంచేశారు. శంషాబాద్‌తోపాటు మరి ఎక్కడైనా సరే ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉన్నదని హైడ్రా కమిషనర్ అన్నారు.

## నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**



నష్టపరిహారం చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేటకు సంబంధించిన పట్టా భూమి కలిగిన రైతులు పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం వారి భుములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి తెలిపిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కుల ు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతుల ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక పార్కులో భూముల ు కేటాయించిన రైతులకు ఒకే విడతలో నష్టపరిహార చెక్కుల ు అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. దుద్యాల మండలం, హకీంపేటలో పట్టా భూమి కలిగిన 32 మంది రైతులు 29 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్క్‌కు తమ భూముల ు కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనదని పేర్కొన్నారు. పారిశ్రామిక పార్కుకు భూముల ు కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 5.80 కోట్ల రూపాయల చెక్కుల ు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్, జి సెక్షన్ సూపరింటెండెంట్ నాఫీస్ ఫాతిమా, టీఎస్ఐఐసి అసిస్టెంట్ మేనేజర్ అ నురాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదిని పురస్కరించుకుని రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం

**-మేడ్చల్ జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త:**
ఉగాది పండుగను పురస్కరించుకుని రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యంను పంపిణీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, సన్నబియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా చూడాలని, వాటిని సకాలంలో రేషన్‌షాపులకు తరలించాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, గోడౌన్ ఇన్‌చార్జిలతో, స్టేజ్1 అండ్2 కాంట్రాక్టర్లకు, రేషన్‌షాపు డీలర్లు, హమాలీలతో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధ్యక్షత వహించి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ సకాలంలో రేషన్‌షాపులకు స్టేజ్2 ట్రాన్స్‌ఫోర్టుద్వారా సన్నబియ్యాన్ని తరలించాలని గోదాం ఇన్‌చార్జిలను ఆదేశించారు. స్టేజ్2 ట్రాన్స్‌ఫోర్టు కాంట్రాక్టర్ అదనంగా వెహికిల్స్ పెట్టాలని సూచించారు. హమాలీలు సమయపాలన పాటించి సన్నబియ్యాన్ని స్టేజ్2 ద్వారా 30వ తేదీలోపు రేషన్‌షాపులో డీలర్లకు అందేవిధంగా చూడాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు అందరు సమష్టిగా పనిచేసి సకాలంలో సన్నబియ్యం పంపిణీ జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

## నీటిని వృథా చేయరాదు



బోరు మోటర్‌ను ప్రారంభించిన నాయకులు

**మర్పల్లి, మార్చి 27, ప్రభాతవార్త:**
వేసవికాలంలో తాగునీటిని వృథా చేయకుండా నీటిని వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి అన్నారు. నీటి ఎద్దడి నివారణకోసం స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను నిధులు మంజూరి కోరగా స్పందించి వేంటనే నిధులు మంజూరి చేయగా, లక్షరూపాయలు మంజూరి చేసారని వాటితో రెండు బిసి కాలనీలో బోరుమోటర్ బిగించడం జరిగిందని తెలిపారు. నీటి ఎద్దడి రాకుండా ఎప్పటికప్పుడు తగుచర్యలు తీసుకోవడం జరుగుంతుదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయులు, సర్దార్ శ్రీశైలం యాదయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం

**-పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ రాష్ట్రకార్యదర్శి లోకేష్‌కుమార్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27, ప్రభాతవార్త:**
ధాన్యంకొ నుగోలు, పాఠశాలవిద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్‌బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాలవల్ల స్వయంసహాయక మహిళాసంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సిఈఓ దివ్యదేవరాజన్‌తోసహాఅన్నిజిల్లాలకలెక్టర్లు, డిఆర్డిఓ, సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాలకార్యక్రమాలపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐకెపి ద్వారా రబీధాన్యం కొ నుగోలు కేంద్రాలు మరింతపెంచాలని, కొ నుగోలుకేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్‌లో ఉన్న కమిషన్‌ను సమీక్షించాలని అన్నారు. కమిషన్‌మొత్తాన్ని 10శాతం జిల్లాసమాఖ్యలు, 90శాతం గ్రామసమస్యలకు వెళ్లే విధంగా జిల్లాకలెక్టర్లు చర్యలుతీసుకోవాలని తెలిపారు. గన్నిబ్యాగుల సమీకరణచేయాలని, భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళాసంఘాలద్వారాగోడౌన్లతోపాటు, రైస్‌మిల్లుల ఏర్పాటువంటివి ఆలోచిస్తున్నందున ధాన్యంకొ నుగోలులోస్వయంసహాయక మహిళాసంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు, సదరంక్యాంపులనిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని పేర్కొన్నారు. సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటాను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు డేటాఎంట్రీ ఆపరేటర్‌నుఏర్పాటుచేయాలని ఆదేశించారు. సదరంక్యాంపులలో మౌలిక సదుపాయాలతోపాటు, పౌరసదుపాయాల ు పెంచా లన్నారు. వృద్ధాప్యపెన్షన్లకు సంబంధించి చనిపో యినవారిపేర్ల ు జాబితాలో తీసివేయడం భాగ స్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, కుటుంబంలో ఒకరికే వృద్ధాప్యపింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపిడివోల ద్వారా త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. చనిపో యిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలనచేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయంసహాయక మహిళా సంఘాలద్వారా పాఠశాలవిద్యార్థుల యూనిఫామ్స్ తోపాటు, వారిఆదాయమార్గాలు పెంచుకునేవిధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టిసారిం చేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికిరాష్ట్రస్థాయిలో 6మాస్టర్‌ట్రైనర్లను గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. వీరు మండలస్థాయిలో ఎంపికచేసినవారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం మహిళాసంఘాల ద్వారా ప్రతిజిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్‌బంక్‌లు నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లాస్థాయిలో పెట్రోల్‌బంక్‌ల ఏర్పాటుకు స్థలాల ుగుర్తించినట్టే, మండల, నియోజకవర్గాలస్థాయిలో పెట్రోల్‌బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్‌బంకుల వద్ద రెస్టారెంట్, మాల్స్ నిర్వహించాలని తెలిపారు. భవిష్యత్తులో ఇందిరామహిళాశక్తి బజార్ వంటివాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. సాధారణ జీవితబీమా, ప్రమాదబీమాలపై ఆయన సమీక్షించారు. సెర్ఫ్ సిఈవో దివ్యదేవరాజన్ వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ, జిల్లాలోని128సెంటర్లలో ఐకెపికేంద్రాలు ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రస్తుతయాసంగిసీజన్ 34సెంటర్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. గన్నిబ్యాగులు సరిపడ అందుబాటులో ఉన్నాయని, గన్నిబ్యాగులు రీకన్సిలేషన్‌ప్రక్రియ కూడా పూర్తికావాల్సి ఉందన్నారు. దివ్యాంగులకు అవసరమైనపరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఐకెపికొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమశాతంయంత్రాలు, ప్యాడిక్లీనర్లు, వేయింగ్‌యంత్రాలు అందించేందుకు చర్యలుతీసుకుంటామన్నారు. దివ్యాంగులకు యుడిఐడికార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులు

# లక్ష్యసాధనకు సెర్ఫ్‌సంస్థ చర్యలు చేపట్టాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలెక్టర్ గౌతమ్**




వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త:**
సెర్ఫ్‌సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలసాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ సూచించారు. గురువారం ఆయన నగరంనుంచి సెర్ఫ్ కార్యక్రమాలపై సెర్ఫ్ సిఇఓ డి.దివ్యతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించటంతో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌నుంచి కలెక్టర్ గౌతమ్, అదనపుకలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో సెర్ఫ్‌ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలుకేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని, సిఎం నిర్ణయించినట్లు తెలిపారు. 33శాతం ఉన్న ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఈసీజన్ నుంచి 50శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారుచేయాలన్నారు. ఇతర శాఖల వారు కొనుగోలు కేంద్రాలు నడపని పక్షంలో ఆకేంద్రాలను ఐకెపిలకు బదిలీ చేయాలని కలెక్టర్లకు సూచించారు. అదనపు ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతనకేంద్రాలనుకూడా స్వశక్తి మహిళాసంఘాలచే ప్రారంభించాలని సూచించారు. అవసరమైతే మహిళాసంఘాలకు శిక్షణకూడా ఇవ్వాలన్నారు. దివ్యాంగులకు యుడిఐడికార్డుల జారీప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. దివ్యాంగులకోసం ప్రభుత్వ కార్యాలయాల్లో సౌకర్యాలు, వసతులను కల్పించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబంలో వృద్ధాప్యపింఛను పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవితభాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్‌మంజూరుచేయాలని కలెక్టర్లకు సూచించారు. డిఆర్‌డిఓ, ఎంపిడిఓ, పంచాయతీకార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశంనిర్వహించి ఇటువంటికేసులను సత్వరం పరిష్కారానికి కృషిచేయాలని ఆయన సూచించారు. జిల్లాలో పెట్రోల్ బంకులు వివిధ తనిఖీల సమయంలో అవకతవకలు జరిగితే లైసెన్స్ రద్దుచేసి ఉంటే వాటిని మహిళాసంఘాలకు కేటాయించాలని ఆయన సూచించారు. పలు అంశాలపై కలెక్టర్లకు ఆయన సూచనలుచేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వారితో పాటు డిఆర్‌డిఓ సాంబశివరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, డిఇఓ విజయకుమారి, ఎల్డీఎం శివప్రసాద్, మెప్మా పిడి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో సిపిఎం పార్టీ నిరసన



రోడ్డుపై నిరసన తెలుపుతున్న సిపిఎం పార్టీ నాయకులు

**యాచారం, మార్చి 27, ప్రభాతవార్త:**
రామోజీ ఫిలింసిటీ ఇళ్ళస్థలాలకొరకు చేపట్టిన కార్యక్రమంలో పోలీసుల అరెస్టులకు నిరసనగా గురువారం యాచారం సాగర్‌పై సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తంచేశారు. 27వేలమంది ఫార్మసిటీ పాదయాత్రకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోవద్దని ఖండిస్తున్నామన్నారు. సిపిఎంపార్టీ జిల్లాకమిటీసభ్యులు అంజయ్య, పార్టీ మండలకార్యవర్గసభ్యులుజంగయ్య, చందునాయక్, మండలకమిటీసభ్యులు జగన్, విప్లవకుమార్, పార్టీనాయ కులు శ్రీరాములు, శ్రీశైలం, రమేష్, లక్ష్మణ్, రాములు, పార్టీనాయకులు కార్యకర్త లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా !

**-అడ్డుకునేందకు ప్రయత్నిస్తున్న అధికారులపైనే జులుం**
**-విధులు నిర్వహించేందకు వెనుకంజవేస్తున్న అధికారులు**



అధికారులు పట్టుకున్న లారీలు (ఫైల్ ఫోటో)

**తాండూరు, మార్చి 27, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా తాండూరులో మైనింగ్ మాఫియా రెచ్చిపోతుంది. రాయల్టీ లేకుండానే నాపరాతిలారీలను తరలిస్తున్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న అధికారులపైనే జులుం ప్రదర్శిస్తున్నారు. ఓ వైపు రాజకీయ ఒత్తిడి.. మరోవైపు మైనింగ్ మాఫియా మితిమీరిన ఆగడాలతో అధికారులు విధులను నిర్వహించేందకు జంకుతున్నట్లు తెలుస్తుంది. తాండూరు ప్రాంతంతోపాటు సరిహద్దు కర్ణాటక ప్రాంతంలో ఎక్కువగా నాపరాతిగనులు, పాలిషింగ్ పరిశ్రమలు ఉన్నాయి. ప్రతిరోజు వందల సంఖ్యలో లారీలలో నాపరాతిని తరలిస్తుంటారు. ఇందులో కొంతమంది పలుకుబడి కలిగిన యజమానులు రాయల్టీ లేకుండానే లారీలో నాపరాతిని తరలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. లోడ్‌లారీలు మూడు రోజుల క్రితం మైనింగ్ అధికారులు తనిఖీలు చేపట్టి రాయల్టీ లేకుండా నడిపిస్తున్న లారీలను పట్టుకొని కేసులు నమోదుచేశారు. దీంతో మైనింగ్ మాఫియా అధికారులు పట్టుకున్న లారీలను విడిపించుకునేందకు పెత్త ఎత్తున ఫైరవీలు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా లారీలను పట్టుకున్న మైనింగ్ అధికారులపై కూడా కొందరు జులుం ప్రదర్శించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాండూరు ప్రాంతంలో మైనింగ్ మాఫియా ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మైనింగ్ మాఫియాకు చెక్‌పెట్టి.. అధికారులకు అండగా నిలవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

**దౌల్తాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తుగా ట్రాక్టర్ పైనుంచి పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన వికారాబాద్‌జిల్లా దౌల్తాబాద్‌మండలంలోని చంద్రకళ్‌గ్రామశివారులో చోటు చేసుకుంది. దౌల్తాబాద్ ఎస్ఐ రవిగౌడ్ తెలిపినవివరాల ప్రకారం, గురువారం కొడంగల్ మండలం కస్తూర్‌పల్లి గ్రామానికి చెందిన బుడగజంగం గోపాల్ దౌల్తాబాద్ మండలంలోని కుప్పగిరిగ్రామంలో దర్గా దగ్గర కందూర్ చేయుటకు కస్తూర్‌పల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను తీసుకొని అదే గ్రామానికి చెందిన నందిగామ వెంకటేష్ తండ్రి వెంకప్పను డ్రైవర్‌గా అదే గ్రామానికి చెందిన మీదిగేరి కాశప్ప(50)ను డప్పుకొట్టుటకు తీసుకొని వాళ్ల బంధువులను ట్రాక్టర్లో కూర్చోపెట్టుకుని బయలుదేరగా మార్గమధ్యలో చంద్రకళ్ గ్రామశివారులో ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్‌ను నడుపుతూ రాయిపైకి ఎక్కించాడు. ట్రాక్టర్ డ్రైవర్ ఎడమవైపున కూర్చున్న కాశప్ప క్రింద పడగా అతని ఛాతి పైభాగం నుండి ట్రాలీ వెళ్లడంతో అతనికి బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య ఆశమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# శాసనసభలో తాండూరు వాణి

**-వినిపించిన ఎమ్మెల్యే మనోహరరెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త:**
విధానాల రూపకల్పన, వాటి అమలుకు వేదిక చట్టసభ. మహత్తరమైన చట్టసభల్లో ప్రజలచే ఎ న్నుకోబడిన ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తే సమస్య పరిష్కారం సుసాధ్యం. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న కర్ణాటకసరిహద్దులోని తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంపై దశాబ్దాలుగా పాలకులకు చిన్నచూపు ఉందనే విమర్శలు ఉన్నాయి. ఒక సిద్ధిపేట, ఒక సిరిసిల్ల, ఒక గజ్వేల్, ఒక ఖమ్మం మాదిరిగా అభివృద్ధి చేపట్టలేకపోయారు. గతంలో ఎన్నికైన ఎమ్మెల్యేలు నిధులు రాబట్టడంలో పూర్తిస్థాయిలో సక్సెస్‌సాధించలేకపోయారు. ఫలితంగా తాండూరు అభివృద్ధి పునాదులకేపరిమితమైంది. బైపాస్ రోడ్డు, సాగునీటి ప్రాజెక్ట్‌లకు నిధులకేటాయింపు, ఆర్‌అండ్‌బి రహదారుల విస్తరణ, శివసాగర్‌ప్రాజెక్ట్ నిర్మాణంవంటి ప్రధానప నులు ముందు కు సాగడంలేదు. ఈఫలాలు అ నుభవించాలనే కల ప్రజలకు ఎండమావిగా మారింది. పాలకులపై ఉన్నకసిని ఓటు అనే ఆయుధంతో పోరాడుతున్నారు. ఇరవై ఏళ్లలో నలుగురు ఎమ్మెల్యేలను మార్చేశారు. ఏడాదిక్రితం ఎన్నికైన బుయ్యని మనోహర్‌రెడ్డి తాండూరు సమస్యల పరిష్కారం కోసం ఒక విజన్‌తో ముందుకుసాగుతున్నారు. ప్రాధాన్యతగల అంశాలపై అసెంబ్లీలో తనవాణి వినిపించారు. సభాపతి దృష్టికి అనేక అంశాలు తీసుకువచ్చారు. సంబంధిత శాఖ మంత్రులతో జవాబులు రాబడుతూ సమస్య పరిష్కారందిశగా అడుగులేశారు. ఈ అసెంబ్లీసమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో, జీరో అవర్లో పలు అంశాలు లేవనెత్తి ప్రజల మన్ననలు పొందారు. నేటితో సమావేశాలు ముగిశాయి. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎన్ని నిమిషాలపాటు మాట్లాడారనే విషయం నేడు తెలుస్తుంది.



అసెంబ్లీ సమావేశాల్లో పలుసమస్యలపై మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**-అసెంబ్లీ లో చర్చించిన అంశాలు..**

ఆర్‌అండ్‌బి రోడ్లకు నిధులు, బైపాస్‌రోడ్డు పూర్తిచేయాలనిపట్టు, రహదారిపనులనత్తనడక అనే అంశాలను లేవనెత్తారు. దీనికి స్పందించినమంత్రి కోమటిరెడ్డి సమాధానాలిచ్చారు. కొత్త గ్రామపంచాయతీలకు రేషన్‌డీలర్లు నియమించాలి, 8వేల జనాభాగల కరణ్‌కోట్‌లో ఒకేఒక్కడీలర్ ఉండటాన్ని సభా దృష్టికితెచ్చిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి. స్పందించిన పౌరసరఫరాలమంత్రి ఉత్తమ్ సమాధానాలిచ్చారు. చెర్వుల ఆధునీకరణ, గొల్లచెర్వుసుందరీకరణ, కోటపల్లి, జుంటుపల్లిప్రాజెక్ట్‌లకు నిధులు, టూరిజంఅభివృద్ధి, కోటపల్లిప్రాజెక్ట్‌లో బోట్లకు అనుమతి అనేఅంశాలపై మనోహర్‌రెడ్డి స్పీకర్ దృష్టికి తీసుకురాగా, ఆయాశాఖామంత్రులు బదులిచ్చారు.

## ప్రజాసేవలో మరో మైలురాయి

**-విద్యుత్ మరమ్మతులు చేయిస్తున్న కౌన్సిలర్**

**కొత్తూర్, మార్చి 27, ప్రభాతవార్త:**
ప్రజాసంక్షేమమే ధ్యేయంగా భవానినగర్‌కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ వీరమోని హేమా దేవేందర్‌ముదిరాజ్. కాలనీ అభివృద్ధి ధ్యేయంగా మున్సిపల్ నిధులకు తోడుగా తనసొంతనిధులతో అభివృద్ధికి మరో ముందడుగు వేసిన కౌన్సిలర్ హేమాదేవేందర్. గురువారం కొత్తూర్ పురపాలికలోని 6వవార్డు భవానినగర్‌కాలనీలో 2 విద్యుత్‌లైన్లు ఒకదానిపై మరొకటి వెళ్లడంతో పెద్దగా గాలి వచ్చినప్పుడు ఒకదానికి ఒకటితగిలి షార్ట్‌సర్క్యూట్‌తో వీధిలైట్లు కాలనీలోని టివిలు, ఫ్రిజ్‌లు కాలిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాచారం కౌన్సిలర్‌కి తెలియడంతో వెంటనే స్పందించి తనసొంత నిధులతో రెండు విద్యుత్ స్తంభాల లైన్లను ఒకదానికి ఒకటి తగలకుండా ఇనుపరాడ్ల సహాయంతో విద్యుత్ అధికారులతో లైన్లను వేరు చేసి షార్ట్‌సర్క్యూట్ జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులతో సంప్రతించి వీధిలైట్లు తెప్పించి దానికి సంబంధించి సామగ్రి తనసొంతనిధులతో తెప్పించి విద్యుత్‌సమస్యను పరిష్కరించారు. తనసొంత నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్న కౌన్సిలర్ హేమా దేవేందర్‌ముదిరాజ్‌కి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోఅనిల్, వెంకటేష్, మున్సిపల్‌ఎలక్ట్రిషియన్లు ఎం.రాజు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## మట్టి మనుషులకు వన్నె తెచ్చిన మహనీయుడు అంబేద్కర్



పునాదులలో మట్టి వేసి పనులు ప్రారంభిస్తున్న దళిత సంఘాల నాయకులు

**వికారాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** మట్టి మనుషులకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరిచి వన్నె తెచ్చిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని విగ్రహ కమిటీ అధ్యక్షులు జగదష్, ఆనంద్ మాదిగ లు అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో ప్రతిష్టించబోయే అంబేద్కర్ విగ్రహ స్థాపన పునాదులలో మహారాష్ట్ర పూణేలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి నుంచి తెచ్చిన మట్టిని విగ్రహ స్థాపన పునాదులలో వేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశం గర్వించేలా రాజ్యాంగాన్ని రచించి ఎంతోమంది బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని వారు కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు జగదీష్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, నాయకులు భూమొల్ల కృష్ణయ్య, మల్లేష్ ,పవన్, వెంకటరత్నం, ఆలంపల్లి సురేష్, ఎర్రవల్లి రవీందర్, అశోక్, ఎకమామిడి నర్సింలు, టి ఆనంద్, రాజు బూరుగుపల్లి, పెద్ది అంజయ్య, రత్నం బూరుగుపల్లి, రమేష్ మాజీ కౌన్సిలర్, నర్సింలు మాజీ సర్పంచ్ గిర్గిట్ పల్లి, రవి ఎర్రవల్లి, ఎన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

**ఘట్కేసర్,మార్చి 27, ప్రభాతవార్త:** తపాలా సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పోస్టల్‌శాఖ సీనియర్ సూపరింటెండెంట్ సుబ్రమణ్యం అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టాఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్‌రెడ్డిలతో కలిసి సుబ్రమణ్యం తపాలా కార్యాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా పోస్టాఫీస్ ఏర్పాటు కోసం కృషి చేశామని పలు ఇబ్బందులు ఎదురైనా ఎట్టకేలకు పోస్టల్ అధికారులు ప్రజలకు పోస్టల్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోస్టల్ ద్వారా అందిస్తున్న వివిధ రకాల పింఛన్లు, పొదుపుఖాతా, భీమా, సుకన్య సమృద్ధి యోజన, ఎన్ఎస్‌సీ, పిపిఎఫ్, కిసాన్ వికాస్ పత్ర వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలనివారు సూచించారు. ఈసందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. పోస్టల్ శాఖ డిప్యూటి సూపరింటెండెంట్ శ్రీనివాస్, సహాయ సూపరింటెండెంట్ వెంకన్న, ఎఎస్‌పిఆర్ విష్ణుజ్యోతి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి, పోస్ట్‌మాస్టర్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ పెద్దొళ్ల రమేశ్, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు కంచర్ల వెంకట్‌రెడ్డి, డొంకెన శంకర్‌గౌడ్, కొరుబోతు నాగరాజు, నాయకులు ఉల్లి అంజనేయులు, కవాడి మాధవరెడ్డి, బొక్క సంజీవరెడ్డి, నల్మాన్‌ఖాన్, మల్లేశ్‌యాదవ్, చిన్నయాదవ్, సుధాకర్‌రెడ్డి, యోశన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జాగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



**అత్తాపూర్,మార్చి27,ప్రభాతవార్త :** బాబుజాగ్జీవన్ రామ్, డా ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల బ్రోచర్‌ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలను కోసం అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరపున చేసేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యంకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామి ఇచ్చారు జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులుపోయిల జీవన్ దాస్, ఎమ్ ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,వర్రి లలిత్ తులసిరామ్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు,పలుగుచెరువు మహేష్, మంగళ్లారం శ్రీనివాస్, దాసరి రమేష్,రగడంపల్లి శ్రావణ్,జాన్ పాల్,కె. చెన్నయ్య,గడ్డం సామెల్,నత్తి ధనుంజయి,గొడుగుసంజీవ,ఆదిరాలరవి,జోగి శ్రీనివాస్,ఎడ్లకాడి చంద్రశేఖర్, అసునూరిబాబురావు,గోల్కొండయాదయ్య, బర్లసుమన్, సికెందర్,పి.ప్రవీణ్ కుమార్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్దన్ , గౌతమ్,రమేష్, సురేష్,నర్సింగ్ రావు,మన్నెశేఖర్, ప్రసాద్, సంతోష్,నాగని ఆనంద్, విజయ్,శ్రీధర్‌పాల్గొన్నారు

## రైతులు సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

### సామాజిక విజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ విజయలక్ష్మి

**జోగిపేట, మార్చి 27, ప్రభాతవార్త:** రైతులు ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక లాభాలు గడించాలని సామాజిక విజ్ఞాన కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ వి.విజయలక్ష్మి అన్నారు. గురువారం కన్‌సాన్‌పల్లిలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ యూనివర్శిటీ, సామాజిక విజ్ఞాన కళాశాల కృషి అనుభవ కార్యక్రమ ముగింపు ప్రదర్శనకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు ఆధునిక వ్యవసాయంవైపు మళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ రైతులకు సామాజిక మరియు గృహ విజ్ఞానంలో మేలైన యాజమాన్య పద్ధతులు, నిధి డాక్టర్ కే.శ్వేత, ఫ్రెట్జీరాణి, డాక్టర్ సంధ్య, మాజీ సర్పంచు మాణిక్యరెడ్డి, ఏఇఒ మౌనిక, మాజీ ఎంపిటిసి బాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లా రెడ్డి

**ఘట్కేసర్, మార్చి 27, ప్రభాతవార్త :** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్కేసర్ పట్టణంలోని జామా మస్జీదులో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులోఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ముస్లీం సోదరులకు ఖర్జూరపండ్లు తినిపించి ఉపవాసదీక్ష విరమింపజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే, నాయకులు, ముస్లీం సోదరులతో కలిసి సాముహిక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు భక్తి, శ్రద్దలతో దీక్షను నిర్వహిస్తూ ధానదర్మాలు చేయడంతో పాటు పేదలకు సహాయం చేయడం అభినందనీయమని మల్లారెడ్డి అన్నారు. జమామా మస్జీదు అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్, ప్రధానకార్యదర్శి నబీలు మస్జీదుకు చనిపోయిన వారిని తరలించడానికి ట్రాలీని సమకూర్చాలని మల్లారెడ్డిని కోరగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా శాలువాతో సన్మానించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల ధర్మారెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, బేతాల నర్సింగ్‌రావు, సొసైటీ డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి మాజీ వార్డుసభ్యులు నోముల నవీన్‌ప్రకాష్, చింతకింది వేణుగోపాల్, నాయకులు బద్దం జగన్మోహన్‌రెడ్డి, పల్లెవిజయ్‌గౌడ్,బొంత సుధాకర్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఎ.ఖలీల్‌అక్రమ్, రొడ్డ యాదగిరి, శ్రీశైలం, లక్ష్మయ్య, ఆయూబ్, నజీర్, ఫెరోజ్‌ఖాన్, షకీల్, సలీం, కుతుబుద్దీన్, జహంగీర్, శానవాజ్, సద్దాం, ఫారూఖ్, సిరాజ్, జమామస్జీదు, మహమ్మదీయ మస్జీదుల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హోమం

### భక్తి పారవశ్యంలో మునిగి తేలిన భక్తులు

**అత్తాపూర్ మార్చి27,ప్రభాతవార్త :** అత్తాపూర్‌లోని ప్రణవ సామ లక్ష్మారెడ్డి గ్రీన్‌విచ్ విల్లాస్ లో గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రణవ సామ లక్ష్మీరెడ్డి గ్రీన్‌విచ్ విల్లాస్ భూమి పూజ కూడా జరిగింది. ఇక్కడ నిర్వహించిన యాగంతో ఈ ప్రదేశంఆధ్యాత్మికను సంతరించుకుంది. వేద మంత్రోచ్చారణతో ఆ ప్రదేశం మార్మోగిపోయింది. ఇది అత్యంత పవిత్రమైన క్షేత్రంలా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ హోమానికి హాజరైన భక్తులు, గృహ యజమానులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ మహా హోమంలో సంపద, సుఖశాంతులు, విజయం ప్రసాదించమని లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్థించారు. ఈ హోమం ప్రాజెక్ట్ అత్యుత్తమ నాణ్యతకు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా ప్రణవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాంబాబు బూరుగు మాట్లాడుతూ... ప్రతిష్టాత్మకమైన నివాస సముదాయాన్ని రూపొందించడం మా లక్ష్యమన్నారు. ఇది విలాసం, సౌకర్యం, స్థిరమైన జీవన విధానానికి నిదర్శనంగా నిలవనుందన్నారు. ఈ హోమం మా నివాసులకు ప్రపంచ స్థాయి జీవన అనుభవాన్ని అందించే దిశగా మా ప్రయాణాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో, విస్తృత జీవన శైలి సౌకర్యాలతో ఆధునిక విల్లా జీవనాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేలా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ఈ



ప్రాజెక్ట్ అందమైన, సౌలభ్యంతో కూడిన జీవనశైలిని కోరుకునే గృహ కొనుగోలుదారులలో ఆసక్తిని మరింత పెంచనుందని తెలిపారు. మాకు ప్రణవ వన్ హైదరాబాద్ దాని ఫేజ్2 గొప్ప వారసత్వంగా ఉందన్నారు. ఇప్పుడు నగరంలో ఓ విల్లా ప్రాజెక్టును ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవ గ్రూప్ ఛైర్మన్ రవి కుమార్ బూరుగు, ప్రణవ గ్రూప్ డైరెక్టర్ అశోక్ బండారు తదితరులు పాల్గొన్నారు.

## 29న దత్తగిరి ఆశ్రమంలో శని అమావాస్య పూజలు

**ఝరాసంగం, మార్చి 27, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తేదీన శనివారం అమావాస్యను పురస్కరించుకుని మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామం లోని శ్రీదత్తగిరి ఆశ్రమంలో లోకకళ్యాణార్థం శ్రీజ్యేష్టాదేవి సహిత శనైచ్చరు లకు తైలాభిషేకం, యజ్ఞ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ (అప్పగారు), పరమహంస పరివ్రాజకాచార్య 1008 మహంత్ ఆహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు తెలిపారు. 29న ఉదయం 5 గంట లకు తైలాభిషేకం, 9 గంటలకు యజ్ఞం, జయాది పూర్ణాహుతి, హారతి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆశ్రమానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేస్తామన్నారు. ఆశ్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని మహారాజ్‌లు సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన నగేష్ శెట్కార్

**మనూర్, మార్చి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాయికోడ్ గ్రామానికి చెందిన శేరి ప్రభాకర్ తనయుడు అనారోగ్యానికి గురైనట్లు తెలు సుకున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలుఅందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ పథకంలో చెక్కు మంజూరు చేయించగా గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్ కుటుంబ సభ్యులకు చెక్కును అందచేశారు. చెక్కును అందుకున్న ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, నగేష్‌కుమార్‌శెట్కార్‌లకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కర్నె శ్రీనివాస్, నాయకులు రాకేష్‌శెట్కార్, మండల అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్ ఉన్నారు.

## ఆర్‌వైవిని యువత సద్వినియోగం చేసుకోవాలి

**మునిపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాస్ పథకాన్ని (ఆర్‌వైవి)ని ప్రతి యువత సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగన్నగారి సతీష్‌కుమార్ అన్నారు. గురువారం సతీష కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 4లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను అందిం చేందుకు సిద్దంగాఉందని పేర్కొన్నారు. 5లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పథకం అమలుకు ప్రభుత్వం 6వేల కోట్ల రూపాయలను అందింనుందన్నారు. యువత ఆర్‌వైవి పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని, ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుని ధరఖాస్తు పత్రాలను మంల పరిషత్ కార్యాలయంలో అందచేయాలని సతీష్‌కుమార్ సూచించారు.

## వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**సంగారెడ్డి టౌన్, మార్చి 27, ప్రభాతవార్త:** స్కావెంజర్ల వేతనాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర టీచర్ల యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్‌లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లుని కలుసుకుని వినతిపత్రం అందచేశారు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జీవన్‌రాథోడ్, బషీద్‌అహ్మద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి పాల్గొన్నారుప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## నేడు దొంతిలో ఉచిత వైద్య మెగా ఆరోగ్య శిబిరం

### హాజరుకానున్న రెడ్‌క్రాస్ సొసైటీ సీఈవో శ్రీరాములు

**రామాయంపేట, మార్చి 27, ప్రభాతవార్త :** తూప్రాన్‌లోని విఎస్‌టి ఇండ్రస్ట్రీస్ సహాయ సహకారంతో ఈనెల 28న శివంపేట మండలం దొంతి విలేజ్‌లోని పాత హైస్కూల్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాసశర్మ తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగు తుందన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాములు మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని వారు తెలిపారు. మందులు ఉచితంగా ఇవ్వడం, అలాగే అవసరమైనవారికి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని చెప్పారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు దామోదర్‌రావు, సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల అరెస్టు అన్యాయం

**చిన్నశంకరంపేట, మార్చి 27,ప్రభాతవార్త:** సర్పంచులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచులు శ్రీనివాస్, ప్రభాకర్, నాగ రాజు అన్నారు. గురువారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మండల మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామా లలో అభివృద్ధి పనులను సొంత డబ్బులు ఖర్చుపెట్టి చేశామని, ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం స్పందించి బిల్లులను విడుదలచేయాలని వారు డిమాండ్ చేశారు.

## వెల్తుర్‌లో మెగా హెల్త్ క్యాంప్

**సదాశివపేట, మార్చి 27, ప్రభాతవార్త:** బిగ్ టీవీ, మన హాస్పిటల్ సౌజ న్యంతో గురువారం మండల పరిధిలోని వెల్తుర్‌లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను సిడిసి చైర్మన్ గడిలా రాంరెడ్డి, సిఐ మహేష్‌గౌడ్ ప్రారం భించారు. ప్రజలు వైద్య శిబిరానికి చేరుకుని వైద్య పరీక్షలు (మధుమేహ, బిపి ఈసీజి తదితర) చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు సత్యనారాయణ, చాట్ల సిద్దన్న పాటిల్ నాయకులు నవీన్ యాదవ్, ప్రభు, శ్రీనివాస్‌రెడ్డి, అసుపత్రి డైరెక్టర్ నేహా ముదిరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు : తహసీల్దార్

**చిన్నశంకరంపేట, మార్చి 27,ప్రభాతవార్త:** వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారి దాహార్తిని చలి వేంద్రం తీరుస్తుందని తహసీల్దార్ మన్నన్ అన్నారు. గురువారం చిన్న శంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వన్‌టైమ్ సెటిల్‌మెంట్

### స్కీమ్ కింద వడ్డీలో 90శాతం మాఫీ

### చెల్లింపులకు చివరి అవకాశం సద్వినియోగం చేసుకోవాలి



మున్సిపాల్టీ పరిధిలో ఆస్తి పన్ను వసూల్ చేసి రశీదును అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్,పాల్గొన్న సిబ్బంది దృశ్యం

### తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్

**శామీర్‌పేట, మార్చి 27, ప్రభాతవార్త** ఆస్థి పన్ను (ఇంటి పన్ను) పేరుకపోయిన బకాయి వడ్డీని 90శాతం మాఫీతో కేవలం పది శాతం వడ్డీతో మాత్రమే పన్నులు చెల్లించేందకు చివరి అవకాశం ఉన్నట్లు వెంటనే చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ సూచించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో వివిధ వార్డులలో ఆస్తి పన్ను వసూల్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ శాఖ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఆస్తి పన్ను పేరుకు పోయిన బకాయి వడ్డీని 90శాతం మాఫీతో పదిశాతం వడ్డీతో పన్ను చెల్లించటానికి అవకాశం ఉందని వెంటనే చెల్లించాలని అన్నారు. పట్టణంలో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు పేరుకుపోయిన ఆస్థి పన్ను బకాయిలకు చెల్లించటానికి వారిని ప్రోత్సహించటాఇకి ఆస్తి పన్ను వన్ టైమ్ స్కీమ్ కింద ఆస్తి పన్నుపై 90శాతం బకాయి వడ్డీ ప్రభుత్వం మాఫీ చేస్తున్నట్లు తెలిపారు. తూంకుంట పట్టణ గృహ వనిఇయోగదారులు, వాణిజ్య వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

## విశ్వశాంతియాగము..అన్నప్రసాదం



అన్నదాతను సన్మానిస్తున్న ధర్మకర్త శంకరప్ప

**ఘట్కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లిఖార్జుస్వామి దేవాలయంలో ఐదవ విశ్వశాంతి యాగము ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా గురువారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతి యాగము జరుపగా పలువురు దంపతులు భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త కంట్లం గౌరీశంకర్‌తో పాటు ఎదులాబాద్ భక్తులు పాల్గొని యాగమును తిలకించారు. ప్రతినెలా మాసశివరాత్రి రోజున విశ్వశాంతియాగము చేస్తున్నామని దాతలు సహకరించాలని వారు కోరారు. అనంతరం బండి నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా శంకరప్ప ఆయనను సన్మానించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మాజీ వార్డుసభ్యులు ఉదారి సత్యనారాయణ, అర్చకులు శ్యామ్‌కుమార్, ఓంప్రకాష్, భానుక అంజనేయులు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 50వ రోజుకు చేరిన ఉత్తరాల ఉద్యమం



**ఘట్కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** ఘట్కేసర్‌లోని గురుకుల్‌కు పూర్వవైభవం తీసుకురావడానికి చేపట్టిన ఉత్తరాల ఉద్యమం గురువారంతో 50 వ రోజుకు చేరింది. ఘట్కేసర్ మాజీ సర్పంచ్-గురుకుల్ పూర్వవిద్యార్థి అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పూర్వవిద్యార్థులు చేరుకొని ఘట్కేసర్‌లోని తపాలా కార్యాలయం వద్ద నినాదాలు చేస్తూ గురుకుల్‌ను కాపాడుకుందాం అంటూ పోస్టుకార్డులను వేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఆయాపార్టీల శాసనసభాపక్ష నేతలకు ఉత్తరాలను పంపించారు. శిధిలావస్థకు చేరిన గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి చేయాలని గత 50 రోజులుగా ఉత్తరాల ఉద్యమాన్ని కొనిసాగిస్తున్నామని యాదగిరియాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్, సిరాజుద్దిన్, జమ్ముల నరేందర్‌రావు, కంది ప్రేమ్‌కుమార్, మానుక కుమార్, రాంచందర్, సంతోష్, నర్రి కాశయ్య, జైపాల్‌రెడ్డి, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిపాల్‌రెడ్డి

**ఘట్కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం తీసుకువచ్చిన ఎల్ఆర్ఎస్ పథకాన్ని సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి గురువారం ఘట్కేసర్ మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్ర ం అందజేశారు. లేఔట్ క్రమబద్దీకరణ పథకం ద్వారా గతంలో అనధికారిక లేఔట్లలో స్థలాలు కొనుగోలు చేసిన వారు తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఎల్1, ఎల్2 ప్రక్రియల ద్వారా ఆన్‌లైన్‌లో ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను పరిశీలన చేసి ఎల్ఆర్ఎస్ ఫీజు నిర్ణయిస్తున్నారని నిర్ణిత రుసుము చెల్లించిన తర్వాత బఫర్‌జోన్, సీలింగ్‌లాండ్ వంటి కారణాలతో ధరఖాస్తును తిరస్కరించి చెల్లించిన రుసుము నుంచి 10 శాతం తగ్గించి ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో అధికారులు ధరఖాస్తు దారుని డాక్యుమెంట్లు అన్ని పరిశీలించిన తర్వాతనే రుసుము చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తిరస్కరణకు ఆస్కారం లేకుండా ముందుగానే సూచించాలని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుతున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ సజావుగా సాగే విధంగా ప్లాట్ల యాజమానులను మున్సిపల్, రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మహిపాల్‌రెడ్డి కోరారు. ఆయన వెంట యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్‌లు ఉన్నారు.

## బొడ్రాయి పండుగ నిర్వహణపై సమావేశం

### -మే 15 నుంచి 18 వరకు ఉత్సవాలు



ఘట్కేసర్‌లో గ్రామపెద్దల సమావేశ దృశ్యం

**ఘట్కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** ఘట్కేసర్ పట్టణంలో బొడ్రాయి పండుగ నిర్వహించేందుకు గురువారం గ్రామపెద్దలు సమావేశమయ్యారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మండపంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కులసంఘాల నాయకులు, పనిబాటల సభ్యులు హజరై బొడ్రాయి పండుగ నిర్వహణపై చర్చించారు. ఈమేరకు అందరి ఆమోదంతో మే 15 నుంచి 18 వరకు పట్టణంలో ప్రజల యోగక్షేమం, అభివృద్ధి కోసం బొడ్రాయి పండును జరపాలని నిర్ణయించారు. మే 15న ఊరేగింపుతో బొడ్రాయి ఉత్సవం ప్రారంభించి నాలుగు రోజుల పాటు పండగను ఘనంగా నిర్వహించాలని తీర్మాణం చేశారు. ఈసమావేశంలో మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, మాజీ ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, బండారి అంజనేయులు, సహాక ర సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు మామిళ్ల ముత్యాలుయాదవ్, నాయకులు ముల్లి జంగయ్యయాదవ్, ఉల్లి అంజనేయులు, మేకల దాసు, శ్రీనివాస్, యాదగిరి, శ్రీరాములు, బిక్షపతి, నగేశ్, రాజుతదితరులు పాల్గొన్నారు.

## సేవచేసేందుకు అందుబాటులో ఉంటా : చిన్న బందయ్య



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న యువనాయకులు చిన్న బందయ్య తదితరులు

**పూడూరు, మార్చి27, ప్రభాతవార్త:** గ్రామప్రజలకు సేవచేసేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని యువజన సంఘం నాయకుడు మొగ్రి చిన్నబందయ్య(అనీల్) ఎర్కొన్నారు. వేసవి కాలం సందర్భంగా గురువారం పూడూరు మండలం పరిధిలోని మిట్టకంకల్, కడ్మూరు గ్రామాల ప్రజల దాహార్థి తీర్చేందుకు తనసొంత నిధులతో బస్టాండ్, ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్టకంకల్ గ్రామంలో గ్రామస్తుల దాహార్థి తీర్చేందుకు మంచినీటి బోరుకు స్టాటర్‌ను బిగించానని, యువత కోరికమేరకు గతంలో క్రికెట్‌కిట్టును అందజేశానని వివరించారు. కడ్మూరు, మిట్టకంకల్ గ్రామాల్లోని బస్‌స్టాండ్‌ల వద్దకుర్చీలు లేకప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని వారి సౌకర్యార్థం ఆయా ప్రాంతాలతో పాటు, హనుమాన్ మందిరాలు, ప్రధాన కూడళ్లలోప్రజలుఇబ్బందులుపడకూడదన్నఉద్దేశంతో 50 సిమెంట్‌కుర్చీలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల సౌకర్యార్థం ప్రింటర్లను సమకూర్చినట్లు వివరించారు. ఆయా గ్రామాలనాయకులు విఠలయ్యగౌడ్, కెవెంకటయ్య, రాజు, బిఆర్ నర్సింలు. బిసుక్కయ్య, పి. యాదయ్య, కె సుక్కయ్య, రమేష్, నాగరాజు, రవి, మహేందర్, మైసయ్య, రాంచెంద్రయ్య, బాలయ్య, నర్సింలు, బాలకిషయ్య, చిట్టి, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ



**కడ్తాల్, మార్చి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రావిచేడ్, కడ్తాల్, న్యామతపూర్, కర్కల్ పహాడ్,,సరికొండ, ముద్విన్ ఎక్వాయిపల్లి మొదలగు గ్రామాలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిం చారు. రంజాన్ పండగ అందరికి సంతోషాన్ని అందించాలని మనసారా కాంక్షిస్తూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రావిచెడ్ గ్రామ మాజీ సర్పంచ్ విఠలయ్య గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు, స్థానిక మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**కొండపల్లి మార్చి 26 ,ప్రభాతవార్త;** తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు ఎస్సీ కాలనీలో సిసి రోడ్ పనులు ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులనుంచి మంజూరైన పనులను బుధవారం నాడు రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో గ్రామాల్లో మహర్దశ వచ్చిందని అన్ని గ్రామాల్లో సిసి రోడ్ అండర్ డ్రైనేజీ పనులు చురుకుగా సాగుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మార్కెట్ కమిటీ సభ్యులు అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ, నాయకులు మైసయ్య కుమారి ఆంజనేయులు పెరుమల సురేష్, మహేష్ జంగయ్య పవన్ బాబాయ్ తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

**కొడంగల్, మార్చి27** ప్రభాతవార్తకొడంగల్ పట్టణంలో గురువారం




నియోజకవర్గ క్రైస్తవ సంఘం అద్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి వినాయక్ చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పలువురు పాస్టర్‌లు మాటా్లడుతూ ప్రవీణ్ పగడాల ఆకాల దుర్మరణం పట్ల చింతిస్తు వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి దుర్మరణం పట్ల వస్తున్న అనుమానాలను బట్టి తగిన న్యాయం చేయాలని అధికార యంత్రాంగాని ్న కోరారు. అలాగే వారి కుటుంబానికి దేవుడు ఆధరణఇవ్వాలనిశాంతియుత ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఇకముందు ఎక్కడా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ కాపరులు, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ఒక్కకులానికే పరిమితం కాదు

**తలకొండపల్లి మార్చి25, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని బప ుజన్ సమాజ్ పార్టీని కొన్ని రాజకీయ పార్టీలు కేవలం ఒక కులానికి అంటగట్టారని బి.ఎస్.పి కల్వకుర్తితాలూకా అధ్యక్షులుదన్నారంబాలు తెలిపారు. బిఎస్.పి వ్యవస్థాపకులు అధినేత కాన్సిరాం స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీ దళిత బహుజన బలహీన వర్గాల వారికి చెందకుండా రాజకీయ పార్టీలు అగ్రవర్ణ నాయకులు ఆయన అన్నారు. మరి ఏ పార్టీ బీసీలకు అన్నగారిన ప్రజల కులాల వారికి రాజ్యాధికారంలో పాలు కల్పించదని కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటారని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. దళిత బహుజన బీసీ కులాల వారు బహుజన్ సమాజ్ పార్టీలో చేరి రాజ్యాధికారం కొరకు తాము ఎంతమంది మో తమ వాటా కొరకు అన్ని రంగాల్లో వచ్చేందుకు బహుజన సమాజ్ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని అన్ని కులాలకు ప్రాతినిత్యం ఉన్నందున దళిత బిసి కులాలకు చెందినవారు బీఎస్పీలో చేరి తమ ఆశలు నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు.

# రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించి జీవో విడుదల చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లతున్న మండల అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్

## మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్

**తలకొండపల్లి మార్చి26, ప్రభాతవార్త :** ఈరోజు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం బీసీ భవన్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి గుజ్జరి రాఘవేందర్ గారు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42 రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తే సరైన పద్ధతి కాదని చట్టం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు వెంటనే రిజర్వేషన్లు పెంచే బిల్లుకు జీవో తీసి గవర్నర్ కు పంపాలని తెలిపారు. గవర్నర్ సంతకం తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి పంచాయతీ ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. అలా కాకుండా కేవలం రాజకీయాల కోసం, బీసీలను మళ్ళీ మోసం చేయాలని కుటిల ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ బందు ప్రకటించి నిరుద్యోగ బిసి యువతకు 25 లక్షల రూపాయల రుణ సహాయం సబ్సిడీ కింద మంజూరు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 50 సంవత్సరాల బీసీల పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్య గారి మీద కొంతమంది పగటి వేషాగాళ్లు ఆయన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆయననే విమర్శించే పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఆర్ కృష్ణయ్య గారు గత అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా బీసీల కోసం రెండు వేలకు పైచిలుక జీవోలు సాధించారని, 1500 గురుకుల పాఠశాలలు తీసుకువచ్చారని, 6000 సంక్షేమ హాస్టల్ మంజూరు చేపించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని, తద్వారా 30 నుంచి 40 లక్షల మంది విద్యార్థులు నేడు ఉచితంగా విద్యను అభ్యసిస్తున్నారు తెలిపారు. ఆర్ కృష్ణయ్య గారి పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లు, స్కాలర్షిప్లు, మెస్ బకాయిలు విడుదల చేయాలని నిరంతరం కొట్లాడుతూ..

. ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి ఆర్ కృష్ణయ్య గారు అని నాయకులు తెలిపారు. అలాంటి వ్యక్తి మీద విమర్శలు చేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించాలి లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తమ మంత్రి వర్గంలో బీసీలకు సమచిత ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్పొరేషన్లలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్ పోస్టులు ఇవ్వాలని, అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల జనాభా దామాషా ప్రకారం 11వేల కోట్ల బడ్జెట్ను 50వేల కోట్ల రూపాయలకు పెంచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం పార్లమెంట్లో ప్రవేశం పెట్టింది దానిని రాష్ట్రాలకే అమలు చేస్తే పూర్తి అధికారాన్ని ఇచ్చింది బీహార్ కేరళ తమిళనాడు ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. కానీ రేవంత్ రెడ్డి సర్కారు అత్యుత్సాహంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 అమలు చేస్తున్నది. ఉన్నత వర్గాలలో ఎంతమంది పేదలు ఉన్నారు వారి జనాభా ఎంత అని ఎన్నోసార్లు లెక్కలు తీయాలని బీసీ సంఘాలు అడిగిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. బీసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కరవరగ సభ్యులు బీసీ సంఘాల నేతలు లు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికపురోభివృద్ధి సాదించాలి, ఏపియం శివయ్య

**కోట్‌పల్లి, మార్చి 27, ప్రభాతవార్త;** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవం పొందుతారని ఏపీయం శివయ్య అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ రైతు వేదికలో మహిళలకు చిల్కూర్ ఎస్‌బీఐ వారి సౌజన్యంతో మహిళ సమాఖ్య అద్వర్యంలో కుట్టు మీషన్ శిక్షణ ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించకుకొని ఆర్థికంగా నిలదొక్కువడానికి దారులను వెతుక్కోవాలని సూచించారు. అంగాన్‌వాడీ నుంచి అంతరిక్షం దాకా మహిళలు అనేక అద్భుత విజయాలు లేక గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

అలాంటి వారిఇబ్బందులు తీర్చడానికి సంస్థ అద్వర్యంలో కుట్టు మీషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నామని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎస్‌బీఐ చిల్కూర్ డైరెక్టర్ రమేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరేందర్, మహిళ అధ్యక్షురాలు నిర్మల, శశికళ, సీసీలు గణేష్, సునీత, విఓఏలు నాగిరెడ్డి, మల్లయ్య, గోపాల్, జ్యోతి, మల్లయ్య, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న ఏపీయం, శివయ్య, చిల్కూర్ ఎస్‌బీఐ డైరెక్టర్ రమేష్,

# బార్‌ఆసోసియేషన్ కార్యాదర్శిగా మహేష్‌గౌడ్ విజయం

ఘనంగా సన్మానించిన అడ్వకేట్ జయరత్నం



**మొయినాబాద్, మార్చ్, ప్రభాతవార్త :** చేవెళ్లలోని తాళుకా కోర్టులో బార్‌అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు, హోరాహోరిగా సాగిన ఎన్నికల్లో బార్‌అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి విజయవం సాధించారు, అధ్యక్ష పదవి కోసం మధుసుదన్‌రెడ్డి, ఘణంగా శ్రీనివాస్ రెడ్డి వజియం సాధించారు, చేవెళ్ల బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చేగూరి మహేష్‌గౌడ్ మరియు బారన్ సత్యానందం పోటీపడగా బురాన్ సత్యానందం పై చేగూరి మహేష్ గౌడ్ విజయం సాదించారు.

ఈ సందర్బంగా చేవెళ్ల జయరత్నం అడ్వికేట్ ప్రధాన అధ్యక్ష ప్రధాన కార్యాదర్శి మహేష్ గౌడ్ విజయాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు, అన్ని విషయాలలో అడ్వికేట్‌ల సమస్యలకైనా చేగూరి మహేష్ గౌడ్ అడ్వికేట్‌ల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ముందుంటారని గుర్తుచేశారు, ఈ సందర్బంగా ఆయనను కోర్టు ఆవరనలో ప్రత్యేకంగా కలిసి ఆయనకు ఘణంగా సన్మాణించారు, ఈ కార్యాక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన చేవేళ్ల బార్ ఆసోసియేషన్ సభ్యులు మరియు తధితరులు పాల్గొన్నారు,

# రంజాన్ తోఫా అందించడం అభినందనీయం

**బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్**

షాద్‌నగర్, ప్రభాతవార్త, (మార్చి27) : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ 10వ వార్డు అధ్యక్షుడు చెర్క ముస్లీం సోదరులకు తోఫా పంపిణీ చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లీంలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని, అల్లా కృప వల్ల తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో తోటి ఇస్లాం మిత్రులకు దారధర్మాలు చేయడం ఆనవాయితీ అని, తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్.నటరాజ్, నాయకులు యుగంధర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చిన్న యాదగిరి, సాదిక్, బిలాల్, అష్రఫ్, అజహర్, నిజాం, మహమూద్, బిక్షపతి, సందీప్ సింగ్, రాఘవేందర్, పవన్ సింగ్, నవీన్ దుమ్మని, రహమత్ అలీ, వినోద్, సాయి యాదవ్, మంగ శ్రీశైలం, మల్లేష్, మధు, రాజశేఖర్, పాండు, మూర్తి, రఘు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫాను అందజేస్తున్న రవీందర్ యాదవ్

# హలీం, అత్తరు రంజాన్ ప్రత్యేకం..



రంజాన్‌మార్కెట్లో విక్రయాలకు డ్రై ఫ్రూట్స్

**దుద్యాల్, మార్చి 27, ప్రభాతవార్త:** రంజాన్ అంటే గుర్తుకు వచ్చేవి రెండే.. అవి హలీం, అత్తరు. హలీం పదార్థాన్ని కుల మతాలకతీతంగా తింటారు. అత్తరు మాత్రం ముస్లింలకే ప్రత్యేకం. ప్రార్థన చేసే ముందు అత్తరు పూసుకోవడం వీరి ఆచారం. ఇవి మల్లె, గులాబీ, గంధం, మొగలిపూల సువాసనలో లభిస్తాయి. మార్కెట్లో వీటి ధర రూ.200 నుంచి ఉంటుంది. ముస్లింలు తెల్లవారుజామున సహర్ తరువాత స్నానం ఆచరించి కొత్త వస్త్రాలు ధరించి అత్తరు పూసుకుని మసీదులకు వెళుతుంటారు. దీంతో సాధారణ మాసాల కంటే రంజాన్ మాసంలో అత్తరు అమ్మకాలు ఎక్కువగా ఉంటాయి.

**-హలీమ్ రుచులు సిద్ధం..**

రంజాన్ మాసంలో విరివిగా లభించే హలీమ్ అందరూ గులాం కావాల్సిందే.

రంజాన్ మాసంలో లభించే ప్రత్యేక వంటకం హలీం. ఏటా రంజాన్ మాసం వచ్చిందంటే చాలు హలీం ప్రత్యేకంగా తయారు చేస్తారు. దీంతో హలీం సెంటర్లు బిజీగా మారుతాయి. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైందంటే చాలు పట్టణ కేంద్రాలతో పాటు గ్రామ, గ్రామాల్లో సైతం హలీం మార్కెట్లో సందడి వాతావరణం నెలకొంటుంది.

**పెరిగిన డ్రై ఫ్రూట్స్ ధరలు**

రంజాన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే తీపి వంటకం ఖీషీర్ కుర్మాఖి లో వేసే డ్రై ఫ్రూట్స్ పండ్ల ధరలు అమాంతం పెరిగాయి. ప్రతి ముస్లిం రంజాన్ సందర్భంగా వీటిని తినడం ఆనవాయితీ. అయితే పెరిగిన ధరలతో స్వల్పంగా తింటున్నామని వారు చెబుతున్నారు. ఏది ఏమైన చిరు వ్యాపారులకు సైతం అదనపు ఆదాయాన్ని సమకూరుస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

## ఆర్థిక సాయం అందించిన స్నేహితులు



ఆర్థికసహాయం అందజేస్తున్న అనంత రాములు స్నేహితులు

**జిల్లేడుచౌదరిగూడ, మార్చి27, ప్రభాతవార్త:** తోటి స్నేహితుడు మరణించడంతో తమకుతోచినఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలం లోని జిల్లెడు గ్రామానికి చెందిన అనంత రాములు గత కొన్ని రోజుల కిందట మృతి చెందాడు విషయం తెలుసుకున్న పదవతరగతి స్నేహితులు అందరు కలిసి రూ. 20వేల రూపాయలను అనంత రాములు భార్య పిల్లలకు అందజేశారు. తమకుటుంబానికి తమవంతు సహాకారం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. మంతాజ్, లక్ష్మయ్య, రాము, చంద్రయ్య, నవీన్‌పటేల్, రాజు, సద్దాం, మల్లికార్జున్, యాదయ్య, సాయి తదితరులు ఉన్నారు.

## రూ.7లక్షల 20వేలు పలికిన మన్నెగూడ సంత



గ్రామపంచాయతీ కార్యాలయంలో సంత వేలంపాట నిర్వహిస్తున్న కార్యదర్శి మాణిక్యం తదితరులు

**పూడూరు, మార్చి27, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ సంతకు రూ.7లక్షల20వేల రూపాయలు పాటపలికింది. ప్రతి మంగళవారం జరిగే సంతకు గురువారం స్థానికగ్రామపంచాయతీ కార్యా లయంలో పంచా యతీ కార్యదర్శి మాణిక్యం అద్వర్యలో వేలంపాట నిర్వహించగా, సంతను దక్కించుకోవడానికి పలువురు గ్రామస్తులు పోటీపడ్డారు. అయితే పోటాపోటీగా జరిగిన ఈవేలం పాటలో రూ.7లక్షల20వేలకు సైఫ్‌ఖాన్ పాటపాడి సంతను దక్కించుకోగా, రూ.7లక్షల19వేల వరకు రియాజ్ పోటీపడ్డాడు. మాజీ సర్పంచ్ వినోద్‌గౌడ్, నాయకులు దయానంద్‌గౌడ్, సిరాజ్, బాలమణి పాల్గొన్నారు.

## ఆలయనిర్మాణానికి రూ.51,116 విరాళం



విరాళం అందజేస్తున్న నందిగామ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి

**నందిగామ, మార్చి27 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ అభివృద్ధి కోసం దాతల నుండి విరాళాల సేకరణ కొనసాగుతూనే ఉంది. గురువారం నందిగామ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్రగారి స్వామి గురుస్వామి గిరిషన్ నాయర్ కు రూ.51116 లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రగారి స్వామిని ఆలయ కమిటీ సభ్యులుఘనంగా సన్మానించారు. జడ్పీవైస్‌చైర్మన్‌ఈటగణేష్, మాజీ సర్పంచ్‌లు జిల్లెల్లవెంకట్‌రెడ్డి, కొమ్ముకృష్ణ, వంకాయలరామన్న, జట్టకుమార్, మాజీ ఎంపీటీసీ డి.కుమార్ గౌడ్, చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ విఠల్, బి, లక్ష్మయ్య యాదవ్, దేపల్లె అశోక్ గౌడ్, ఏ శ్రీకాంత్ గౌడ్, దార సురేష్, బండి రాజు, తుమ్మల నరసింహులు యాదవ్, సుబ్బు, నర్సింలు, బహుజన్ సమాజ్ పార్టీని ఒక కులానికే పరిమితం చేశారు.

## తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులుగా సురేష్

**కొడంగల్, మార్చి27 ప్రభాతవార్త.** తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వికారాబాద్ జిల్లా కొడంగల్‌కు చెందిన గంటి సురేష్‌కుమార్ ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25, 26, 27 తేదిల్లో నిజామాబాద్‌లో తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహాసభలు మూడు రోజుల పాటు నిర్వహించారు. అనంతరం తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడంతో కమిటీలోకి సభ్యులుగా సురేష్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన సురేష్‌కు రాష్ట్ర తెలంగాణా రైతు సంఘం నాయకులు, జిల్లా రైతు సంఘం నాయకులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు కిట్లను పంపిణీ చేసిన మణికంఠ గౌడ్



**మేడ్చల్, మార్చి 27. ప్రభాతవార్త :** రంజాన్ మాసం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీలోని మేడ్చల్, కిష్టాపూర్, పూడూర్, గిర్మాపూర్, రాయిలాపూర్, అత్వెల్లి మసీదుల్లో ఇఫ్తార్ విందు కోసం మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ పండ్లు పంపిణీ చేశారు. అదే విదంగా రంజాన్ పండుగకు ప్రతి పేద ముస్లిం కుటుంబానికి పండుగకు అవసరపడే సరుకులతో కూడిని 100 కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మోనాక్, ముస్లిం సోదరులు సయ్యద్ లాయక్ అలీ, ఎండి ఆరీఫ్, సయ్యద్ ఇనాయత్ అలీ, ఎండి జమాల్, ఎండి అష్రఫ్, ఎండి ముఖీద్, ఎండి ఖాన్ ు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**మేడ్చల్, మార్చి 27. ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులైన వారు మీ సేవా కేంద్రాల్లో ఏప్రిల్ 5వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్ ఎంపీడీవో వసంత లక్ష్మీ ఓ ప్రకటనలో కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 150000ల లోపు సంవత్సర ఆదాయం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యుఎస్ కమ్యూనిటికి చెందిన వారు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. వ్యవసాయేత పథకాల కోసం 21 నుండి 55 సంవత్సరాల లోపు ఉన్నవారు, వ్యవసాయ, దానికి అనుబంధ రంగాల పథకం కోసం 21 నుండి 60 సంవత్సరాల లోపు వారు ధరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మీ సేవలో ధరఖాస్తు చేసుకున్న అనంతరం ఒరిజనల్ ధరఖాస్తు పత్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## మోమిన్ కలాన్, మోమిన్ కుర్దులలో గ్రామ సభలు

**ధారూరు, మార్చి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోమిన్ కలాన్, మోమిన్ కుర్ద గ్రామలలో గ్రామ ప్రత్యేక అధికారి (డిప్యూటీ తాసిల్దార్) విజయేందర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సుమలత, భవాని, మల్లేశం, యూసఫ్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

